
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 10, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## ప్రధానిగా మూడోసారి...

**న్యూఢిల్లీ,మహానాడు:**
దేశ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ కొద్ది సేపటి క్రితం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. కేంద్ర మంత్రులుగా పలువురు ఎంపీలు ప్రమాణం చేశారు.. ఈ కార్యక్రమానికి పలు దేశాల అధినేతలు, భారత్ లోని పలు పార్టీల అధినేతలు కూడా హాజరయ్యారు. ఏపీ నుంచి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ హాజరయ్యారు. మిగతా.. 2లో










# క్యాబినెట్‌పై కసరత్తు

- కొలిక్కివచ్చిన క్యాబినెట్ కూర్పు?
- నేటి సాయంత్రానికి ఖరారు
- స్పీకర్‌గా కళా వెంకట్రావు?
- జనసేన క్యాబినెట్‌లో చేరకపోతే మరికొందరికి అవకాశం?
- ఎమ్మెల్సీలకు నో చాన్స్?
- బీజేపీకి రెండు మంత్రి పదవులు?
- సుజనా, సత్యకుమార్‌కు అవకాశం?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వ పదవీ ప్రమాణానికి ముహూర్తం దగ్గరపడింది. ఆ మేరకు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు కసరత్తు ప్రారంభించారు. ఢిల్లీలో ఎన్డీయేతో చర్చలు, కేంద్ర క్యాబినెట్‌పై కసరత్తుపై బిజీగా ఉన్న చంద్రబాబు.. ఇటీవల మృతి చెందిన ఈనాడు అధినేత రామోజీరావు భౌతికకాయానికి నివాళి అర్పించేందుకు అక్కడ ఎక్కువ సమయం కేటాయించారు. ఈ మధ్యలోనే ఆయన క్యాబినెట్ కూర్పుపై కసరత్తు చేసినట్లు చెబుతున్నారు. ఆ మేరకు పార్టీ వర్గాల సమాచారం చంద్రబాబు నాయుడు కసరత్తు ఒక కొలిక్కి వచ్చిందని తెలుస్తోంది.

కాగా కేంద్ర మంత్రివర్గానికి దూరంగా ఉన్న జనసేన.. అదే సిద్ధాంతంతో రాష్ట్ర మంత్రివర్గంలో చేరకూడదన్న ఆలోచన ఉన్నట్లు చెబుతున్నారు. పవన్ ప్రతిపక్షనేత పోషించేందుకే మొగ్గుచూపుతున్నట్లు కొద్దిరోజు నుంచి జనసైనికులలో చర్చ జరుగుతోంది. దానితో జనసేనకు ఇవ్వదలిచిన 3 మంత్రి పదవులు టీడీపీ కోటాకు దక్కే అవకాశం ఉంది. ఒకవేళ చేరాలని నిర్ణయిస్తే, ఈ జాబితాలో ముగ్గురికి అవకాశం ఉండనట్లేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**విశ్వసనీయ సమాచారం ప్రకారం కొత్త మంత్రులు బహుశా వీరే..**

**శ్రీకాకుళం జిల్లా:** కూనరవికుమార్
**విజయనగరం జిల్లా:** గుమ్మడి సంధ్యారాణి
**విశాఖపట్నం:** అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, వంగలపూడి అనిత
**తూర్పు గోదావరి:** జ్యోతుల నెహ్రు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి
**పశ్చిమ గోదావరి జిల్లా:** రఘురామకృష్ణంరాజు, రామానాయుడు, పితాని సత్యనారాయణ
**కృష్ణాజిల్లా:** కొల్లు రవీంద్ర, సుజనాచౌదరి (బీజేపీ), శ్రీరాంతాతయ్య
**గుంటూరు జిల్లా:** కన్నా లక్ష్మీనారాయణ, లోకేష్/సత్యప్రసాద్
**ప్రకాశం జిల్లా:** గొట్టిపాటి రవికుమార్, స్వామి
**నెల్లూరు జిల్లా:** సోమిరెడ్డి/ఆనం/కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
**చిత్తూరు జిల్లా:** అమర్‌నాథ్‌రెడ్డి/నల్లారి కిశోర్‌రెడ్డి
**కడప జిల్లా:** మాధవీరెడ్డి
**కర్నూలు జిల్లా:** కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూఖ్
**అనంతపురం జిల్లా:** సత్యకుమార్ యాదవ్( బీజేపీ), పయ్యావుల కేశవ్/కాలువ శ్రీనివాసులు/ సవిత

ఒకవేళ జనసేన క్యాబినెట్‌లో చేరితే, ఇందులో ముగ్గురికి అవకాశం రాకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో కమ్మ, కాపు, మిగతా.. 2లో



## తెలంగాణ కమల దళపతిగా ఈటల?

- నేడు ప్రకటించే అవకాశం?
- ఈటలతో అసోం సీఎం శర్మ భేటీ
- అంతకుముందు అమిత్‌షాతో భేటీ

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలంగాణ బీజేపీ దళపతిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నియామకం దాదాపు ఖరారయింది. ఆమేరకు పార్టీ మిగతా.. 2లో



## ఆక్షన్ ద్వారా బార్లు, మద్యం దుకాణాలు

- ప్రభుత్వ నిర్ణయం?

**అమరావతి:** ఇందుకు సంబంధించిన కసరత్తులు ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రారంభించారు. ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయానికి పెరగడమే కాకుండా మద్యం రేట్లు కూడా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తుంది. జగన్ ప్రభుత్వానికి ముందు అందుబాటులో ఉన్న విధంగానే అన్నిరకాల మద్యం బ్రాండ్లు మందుబాబులకు అందుబాటులోకి రానున్నాయి.



## తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేస్తాం

- దక్షిణ భారతదేశంలో పార్టీ బలోపేతానికి కృషి
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ఢిల్లీ,మహానాడు:**
కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు వచ్చిన జి.కిషన్‌రెడ్డి ఢిల్లీలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. మూడోసారి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరుతోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ పార్టీతో పొత్తు లేకుండా తెలంగాణలో సుమారు 35 శాతానికి పైగా ఓట్లతో అత్యధిక సీట్లు సాధించాం. తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులను కేంద్ర కేబినెట్‌కు ఎంపిక చేసి నందుకు తెలంగాణ ప్రజల తరపున మోదీ, జేపీ నడ్డాకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా.. 2లో

## రాష్ట్ర డీజీపీ మార్పు?

- రెడ్డి వర్గానికే పోలీస్ బాస్ పదవి!
- రేసులో శివధర్‌రెడ్డి, సీవీ, కొత్తకోట
- డీజీపీ నుంచి కమిషనర్ల దాకా బదిలీ
- త్వరలోనే వెలువడనున్న ఉత్తర్వులు

**హైదరాబాద్, మహానాడు:**
పోలీసుశాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారని తెలిసింది. ఎన్నికల కోడ్ ముగియదంతో ప్రభుత్వ నిర్ణయాలు అమలుకు, తమకు అనుకూలమైనవారిని కీలకపోస్టుల్లో నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఐపీఎస్‌ల బదిలీలు ముగిసిన వెంటనే డీజీపీ మార్పు ఉంటుందని భావిస్తున్నారు.

అది కూడా రెడ్డి సామాజికవర్గం వారికే ఆ ఉన్నత పదవిని కట్టబెట్టే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. డీజీపీ రేసులో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీగా ఉన్న శివధర్‌రెడ్డి, ఏసీబీ డీజీగా ఉంటూ ప్రభుత్వ లంచాధికారుల వెన్నులో వణుకుపుట్టిస్తున్న సీవీ ఆనం ద్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. డీజీపీ రేసులో ఉంటారనుకుంటు న్న హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్‌కు విజిలెన్స్ అదనపు బాధ్యతలు అప్పగించింది.



డీజీపీని మార్చాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ శివధర్‌రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్టు ప్రచారం జ రుగుతున్నది. అడిషనల్ డీజీ ర్యాంకులో ఇం టెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డికి డీజీపీగా ప్రమోషన్ ఇవ్వనున్నారు. ప్రస్తుతం డీజీపీ ర్యాంకులో నలుగురు సీనియర్ ఐపీఎస్‌లు కొనసాగుతున్నారు. రవిగుప్తాతోపాటు మాజీ డీజీపీ అంజనీకుమార్, సీవీ ఆనంద్, జితేందర్ ఉన్నారు. డీజీపీ ర్యాంకులోనే విజిలెన్స్ డీజీగా ఉన్న రాజీవ్రతన్ గుండెపోటుతో చనిపోయారు. టీఎస్ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేసిన సందీప్ శాండిల్య కొద్దిరోజుల క్రితం పదవీ విరమణ పొందినా, ఏడాదిపాటు పదవీకాలం పొడిగించారు. ఈ రెండు డీజీపీ ర్యాంకులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం హైదరాబాద్ సీపీగా ఉన్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీగా ఉన్న శివధర్‌రెడ్డికి డీజీపీలుగా పదోన్నతి ఇచ్చి.. శివధర్‌రెడ్డికి డీజీపీ బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం.



## రామోజీకి కడసారి వీడ్కోలు: చంద్రబాబు

**హైదరాబాద్, మహానాడు:**
రామోజీరావు అంతిమయాత్రలో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొని పాడె మోశారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో ఆయన ట్వీట్ చేశారు. తెలుగు వెలుగు, అక్షర యోధుని అంతిమ సంస్కార కార్యక్రమంలో పాల్గొన్నాను. తెలుగువారి ఆత్మబంధువు రామోజీ గారికి కడసారి వీడ్కోలు పలికాను. హృద యం బాధతో నిండిపోయింది. ఈనాడు ఆయన మన మధ్య లేకపోయినా..ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తి మార్గదర్శిగా మనల్ని ముందుకు నడిపిస్తుంది. ఉషాకిరణాల్లాంటి ఆయన కీర్తి అనునిత్యం అజరామరమై వెలుగుతుంది అంటూ ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించిన బిజెపి రాష్ట్ర మీడియా ఇన్చార్జి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం





ఆ ముగ్గురు ఆర్టీఐ కమిషనర్ల రాజీనామా?

3లో



ఢిల్లీలో ఏపీ ప్రత్యేక ప్రతినిధిగా కనకమేడల?

5లో



సమాచార శాఖ కమిషనర్‌గా సాంబశివరావు?

3లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 10, జూన్ 2024

## పురందేశ్వరికి లోక్‌సభ స్పీకర్?



(అన్వేష్)

న్యూఢిల్లీ: కేంద్రమంత్రి వర్గంలో చోటు దక్కని కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరికి లోక్‌సభ స్పీకర్ ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రాజమండ్రి ఎంపీగా గెలిచిన ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ కేంద్ర క్యాబినెట్‌లో బెర్త్ కోసం పోటీ పడ్డారు. అయితే అనూహ్యంగా నరసాపురం ఎంపి శ్రీనివాసవర్మ క్యాబినెట్‌లో చోటు సంపాదించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ నేపథ్యంలో కీలమైన లోక్‌సభ స్పీకర్ పదవి పురందేశ్వరికి ఇచ్చే అవకాశాలున్నట్లు బీజేపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## తెలంగాణ కమల దళపతిగా ఈటల?

(మొదటిపేజీ తరువాయి..)

నాయకత్వం ఆయన నియామకాన్ని సోమవారం ఖరారు చేయనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలోనే ఉన్న ఈటలతో అసోం సీఎం హేమంత్ బిశ్వాస్ శర్మ పార్టీ దూతగా చర్చలు జరిపారు. అంతకుముందు.. అమిత్‌షాతో కూడా ఈటల భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎన్నికల్లో పార్టీ ప్రదర్శించిన ప్రతిభను అభినందించారు. కొత్త బాధ్యతలతో పార్టీని క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని వారిద్దరూ సూచించినట్లు తెలిసింది.

బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఈటెల రాజేందర్ ను నియమించాలని అధిష్టానం నిర్ణయించింది. సోమవారం అధికారికంగా ప్రకటన వెలువడనుంది. ఆదివారం ఉదయం ఈటల రాజేందర్‌తో ఫోన్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. అధిష్టానం దూతగా అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వాస శర్మ ఈటెల రాజేందర్ తో చర్చలు జరిపారు.

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బాగా పుంజుకుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఇదే ఊపును కొనసాగించాలని శర్మ సూచించారు. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే బాధ్యత స్వీకరించాలని కోరినట్లు తెలిసింది. దీనికి ఈటెల రాజేందర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సోమవారం ఈటెల రాజేందర్ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో భేటీ కానున్నారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో చర్చించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

వచ్చే ఐదేళ్లు నరేంద్ర మోదీ నాయకత్వంలో సంకల్ప పత్రాన్ని అమలు చేసేందుకు, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉత్సాహంతో, అంకిత భావంతో పనిచేస్తామని వివరించారు. రానున్న రోజుల్లో దక్షిణ భారత దేశంలో పార్టీని పటిష్టం చేసుకునేలా పనిచేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లిస్ పార్టీ పూర్తిస్థాయిలో పనిచేసిందని, కాంగ్రెస్ ముసుగులో బీజేపీని ఓడిర చే ప్రయత్నం చేసిన మజ్లిస్ పార్టీని ధీటుగా ఎదుర్కొని విజయం సాధించినట్లు తెలిపారు.



గుంటూరు పార్లమెంటు సభ్యుడిగా తొలిసారి గెలిచి కేంద్రంలో సహాయ మంత్రి పదవి ఇవ్వనున్నారు అని తెలిసిపెమ్మసాని చంద్రశేఖర్‌కి ముందుగా హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్న బిజెపి రాష్ట్ర మీడియా ఇంచార్జ్ మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

# ప్రధానిగా మూడోసారి...

(మొదటిపేజీ తరువాయి..)

జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడో సారి విశాల భారతం.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం.. లెక్కకు మించిన కుల మతాలు.. విభిన్న భాషలు, భిన్న సంస్కృతులు.. అనేక రాజకీయ వైరుధ్యాలు.. నేతలపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు.. రాజకీయాలపై ఓ విధమైన ఏహ్యాభావం.. రాష్ట్రాలపై వారసత్వ కుటుంబాల ఆధిపత్యం.. ప్రాంతీయ పార్టీలకు పెరుగుతున్న ఆదరణ.. ఉనికి కోల్పోతున్న జాతీయ పార్టీలు.. ఇలాంటి పరిస్థితులున్న చోట.. ఒకే ఒక్కడు.. తానే ఓ గ్యారంటీ అని ప్రకటించి.. ఎన్నికల కురుక్షేత్రంలో నిలిచి గెలిచారు.

నాయకత్వానికి అసలైన అర్థం చెప్పారు. సమయానుకూల రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం లోనూ సిద్ధహస్తుడిగా మారారు. ఎన్నికల ప్రచార వ్యూహాలతో ఓట్లు రాబట్టుకోవడం లోనూ, ఫలితానంతర పరిణామాలను అంచనా వేసి.. తనకు అనుగుణంగా మార్చుకోవడంలో ఆరి తేరారు.

అంతిమంగా ఓ చరిత్ర సృష్టిస్తున్నారు.. తనకు అవసర మైనప్పుడు చరిత్రే కొందరిని సృష్టిస్తుందన్న నమ్మకాన్ని కల్పిస్తున్నారు. ఆయనే ప్రధాని నరేంద్ర మోదీ.. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని పదవి చేపట్టారు.

# క్యాబినెట్‌పై కసరత్తు

(మొదటిపేజీ తరువాయి..)

వైశ్య, కాపు, తూర్పుకాపు, క్షత్రియ, శెట్టిబలిజ, గవర, కళింగ, మైనారిటీ, మాల, మాదిగ, గిరిజన వర్గాలకు ప్రాధాన్యం ఉండేలా కసరత్తు చేసినట్లు కనిపిస్తోంది. మూడు రాజధానులను వ్యతిరేకించిన ఉత్తరాంధ్రలోని మెజారిటీ కులాలయిన తూర్పుకాపు, కళింగ, గవరలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు.

కాగా స్పీకర్‌గా సీనియర్ నేత, తూర్పు కాపు వర్గానికి చెందిన మాజీ మంత్రి కళా వెంకట్రావు నియమితులయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పోటీ ఎక్కువగా ఉండటం, ఉత్తరాంధ్రలో తూర్పు కాపు, సీనియారిటీ దృష్టిలో ఉంచుకుని కళా వెంకట్రావుకు స్పీకర్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు.







## 52 మందితో కేంద్ర మంత్రివర్గం

| | |
|---|---|
| అమిత్ షా | - బీజేపీ |
| రాజ్‌నాథ్ సింగ్ | - బీజేపీ |
| నితిన్ గడ్కరీ | - బీజేపీ |
| జ్యోతిరాదిత్య సింధియా | - బీజేపీ |
| శివరాజ్ సింగ్ చౌహాన్ | - బీజేపీ |
| పీయూష్ గోయల్ | - బీజేపీ |
| రక్షా ఖడ్సే | - బీజేపీ |
| జితేంద్ర సింగ్ | - బీజేపీ |
| రావ్ ఇంద్రజీత్ సింగ్ | - బీజేపీ |
| మనోహర్ లాల్ ఖట్టర్ | - బీజేపీ |
| మన్సుఖ్ మాండవియా | - బీజేపీ |
| అశ్విని వైష్ణవ్ | - బీజేపీ |
| శంతను ఠాకూర్ | - బీజేపీ |
| జి.కిషన్ రెడ్డి | - బీజేపీ |
| హర్దీప్ సింగ్ పూరి | - బీజేపీ |
| బండి సంజయ్ | - బీజేపీ |
| శోభా కరందాజే | - బీజేపీ |
| రవ్నీత్ సింగ్ బిట్టు | - బీజేపీ |
| బిఎల్ వర్మ | - బీజేపీ |
| కిరణ్ రిజిజు | - బీజేపీ |
| అర్జునరామ్ మేఘవాల్ | - బీజేపీ |
| రవ్నీత్ సింగ్ బిట్టు | - బీజేపీ |
| సర్బానంద సోనోవాల్ | - బీజేపీ |
| శోభా కరంద్లజే | - బీజేపీ |
| శ్రీపాద్ నాయక్ | - బీజేపీ |
| ప్రహ్లాద్ జోషి | - బీజేపీ |




| | |
|---|---|
| నిర్మలా సీతారామన్ | - బీజేపీ |
| నిత్యానంద రాయ్ | - బీజేపీ |
| కృష్ణపాల్ గుర్జర్ | - బీజేపీ |
| సి.ఆర్.పాటిల్ | - బీజేపీ |
| పంకజ్ చౌదరి | - బీజేపీ |
| సురేష్ గోపి | - బీజేపీ |
| సావిత్రి ఠాకూర్ | - బీజేపీ |
| గిరిరాజ్ సింగ్ | - బీజేపీ |
| గజేంద్ర సింగ్ షెకావత్ | - బీజేపీ |
| మురళీధర్ మొహల్ | - బీజేపీ |
| అజయ్ తమ్గా | - బీజేపీ |
| ధర్మేంద్ర ప్రధాన్ | - బీజేపీ |
| హర్ష్ మల్హోత్రా | - బీజేపీ |
| బిఎల్ వర్మ | - బీజేపీ |
| ప్రతాప్‌రావ్ జాదవ్ | - శివసేన (షిండే) |
| రామ్‌నాథ్ ఠాకూర్ | - జేడీయూ |
| లిలాలన్ సింగ్ | - జేడీయూ |
| రామ్మోహన్ నాయుడు | - టీడీపీ |
| చంద్రశేఖర్ పెమ్మసాని | - టీడీపీ |
| చిరాగ్ పాశ్వాన్ | - ఎల్‌జేపీ(ఆర్) |
| జితన్‌రామ్ మాంరి% | - హెచ్.ఎ.ఎం. |
| జయంత్ చౌదరి | - ఆర్‌ఎల్‌డీ |
| అనుప్రియా పటేల్ | - అప్నాదళ్(లు) |
| చంద్రప్రకాష్ (జార?ండ్) | - ఆజ్సు |
| హెచ్.డి.కుమారస్వామి | - జేడీ(ఎస్) |
| రాందాస్ అథవాలే | - ఆర్‌పీఐ |

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 10, జూన్ 2024





## ఆ ముగ్గురు ఆర్టీఐ కమిషనర్ల రాజీనామా?

- నైతిక విలువలు పాటిస్తూ పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయం

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్ ప్రభుత్వ హయాంలో ఆయనకు అనుకూలంగా వ్యవహరించిన జర్నలిస్టులకు వివిధ పదవులు దక్కాయి. కొందరికి ప్రభుత్వ సలహాదారులు, ప్రెస్ అకాడెమీ, అధికార భాషా సంఘ చైర్మన్, మరికొందరికి ఆర్టీఐ పదవులు లభించాయి. వీరిలో జగన్ సొంత మీడియా సాక్షిలో పనిచేసిన వారి సంఖ్యనే ఎక్కువ కాగా, మరికొందరు సాక్షి మీడియాతో పరోక్షంగా సంబంధాలున్న జర్నలిస్టులు కూడా ఉన్నారు. వీరిలో కొందరిని ఇటీవలి ఎన్నికల సమయంలో, కొన్ని జిల్లాలకు పార్టీ తరపున ఇన్చార్జులుగా నియమించినట్లు ప్రచారం జరిగింది.

కాగా ప్రభుత్వం మారిన నేపథ్యంలో, సలహాదారుల నుంచి రాజీనామాలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో రాజకీయ కారణాలతో తమకు వచ్చిన ఆర్టీఐ పదవులకు రాజీనామా చేయాలని, ముగ్గురు మాజీ జర్న లిస్టులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. రెహాన, బాషా, శామ్యూల్లను ఆర్టీఐ కమిషనర్లుగా జగన్ ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. కాగా జర్నలిస్టులుగా పనిచేసినప్పుడు.. నైతిక విలువల గురించి రాసి, మాట్లాడే తాము.. ప్రభుత్వం మారినందున, ఇంకా కొనసాగడం ట్కనె తిక ధర్మం కాదని భావిస్తున్నారట. ఇది తమకు వ్యక్తిగతంగా ఇబ్బందికర పరిణామమేనంటు న్నారు. నైతిక విలువలు పాటించకుండా, ఆ పదవుల్లో కొనసాగితే విమర్శలు ఎదుర్కోకతప్పదన్న భావనతో వారు ముగ్గురూ రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

పైగా సాక్షి, దానికి అనుబంధ పత్రికల్లో పనిచేసి.. దానివల్ల సంక్రమించిన ఆర్టీఐ కమిషనర్ల పదవులకు రాజీనామా చేయకపోతే, నైతిక విలువల గురించి మాట్లాడే వీరికి నైతిక విలువలు లేవన్న విమర్శలు ఎదుర్కోవలసివస్తుందని భావిస్తున్నారు. ఒకవేళ వీరు రాజీనామా చేసినప్పటికీ.. మళ్లీ సాక్షితోపాటు, వారి మాజీ సంస్థలలో పాత్రికేయులుగా కొనసాగే అవకాశాలున్నాయి.

కొమ్మినేని శ్రీనివాసరావు, దేవులపల్లి అమర్ కూడా ప్రభుత్వ పదవులు అనుభవించి, తర్వాత వైసీపీ అధికార మీడియా సాక్షిలో పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలి ఎన్నికలకు ముందు, సాక్షిలో పనిచేసిన నేమాని భాస్కర్కు ప్రభుత్వ సలహాదారుగా ఉత్తర్వు ఇచ్చిన విషయం తెలిసిందే.



దిల్లీలో మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌ను ఆయన నివాసంలో కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్న గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీకాకు ళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు కలిశారు. ఈ సందర్భంగా జయదేవ్ వారికి అభినందనలు తెలిపారు.

## సమాచార శాఖ కమిషనర్‌గా సాంబశివరావు?

- పరిశీలనలో కృష్ణమోహన్, ఏపీరావు?
- కృష్ణమోహన్, రావుకు అవకాశం ఇస్తే స్పెషల్ కమిషనర్ హెూదా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ సమాచారశాఖ కమిషనర్‌గా ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వీరిలో ఐఆర్ఎస్ అధికారి కోగంటి సాంబశివరావు, సమాచార శాఖ మాజీ కమిషనర్ కృష్ణమోహన్, మాజీ ఐఐఎస్ అధికారి ఏపీరావు పేర్లు కమిషనర్ పదవికి వినిపిస్తున్నాయి.



వీరిలో సాంబశివరావు గత ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా పనిచేశారు. జగన్ ప్రభుత్వంలో సీఐడీ వేధింపులకు గురైన అధికారులలో ఈయన ఒకరు. రైల్వే సర్వీసుకు చెందిన సాంబశివరావును, కమిషనర్‌గా నియమించవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అయితే సమాచార శాఖ మాజీ కమిషనర్ పొట్లూరి కృష్ణమోహన్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయన సీఎం చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడు. ముక్కుసూటి అధికారి, నిజాయితీపరుడన్న పేరుంది. అధికారంలో లేని సమయంలో కూడా, చంద్రబాబు అప్పగించిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించారు. గ్రామీణాభివృద్ధి శాఖపై మంచి పట్టు ఉంది. సెర్ప్‌లో విశేషానుభవం ఆయన సొంతం. ఒకవేళ కృష్ణ మోహన్‌కు కమిషనర్ బాధ్యతలు ఇవ్వాలనుకుంటే, నిబంధనల ప్రకారం ఆ హెూదాను స్పెషల్ కమిషనర్‌గా మార్చాల్సి ఉంటుంది.

ఇక పూర్తి స్థాయిలో ఢిల్లీలో పనిచేసిన, మాజీ ఐఐఎస్






అధికారి ఏపీరావు పేరు కూడా కమిషనర్ పదవికి వినిపిస్తోంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మాజీ మంత్రి దివంగత దాసరి నారాయణరావు వద్ద ఓఎస్డీగా పనిచేసిన అంచె ఐయ్యేశ్వరరావుకు మీడియా లైజనింగ్‌లో సమర్ధుడిగా పేరుంది.

చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన అధికారిగా పేరున్న రావు, గతంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు జరిగిన ఎన్నికల్లో కొంతకాలం సెలవు పెట్టి, చంద్రబాబు కోసం పనిచే శారు. సునిశిత దృష్టి, క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు సీనియర్ జర్నలిస్టులతో ఉన్న సంబంధాలతో పబ్లిక్ పల్సు తెలుసుకోవడంలో రావుది ప్రత్యేక శైలి. ఇంగ్లీషె-హిందీ భాషలపై పట్టు ఉండటం అదనపు అర్హత. ఒకవేళ ఈయనకు కమిషనర్‌గా ఇస్తే, నిబంధనల ప్రకారం ఆ హెూదాను స్పెషల్ కమిషనర్‌గా మార్చాల్సి ఉంటుంది.

"రిటైరైన ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐఐఎస్ అధికారులను కమిషనర్‌గా నియమించడానికి నిబంధనలు అంగీకరించవు. కానీ ఆ హెూదాను స్పెషల్ కమిషన్‌గా మార్చాల్సి ఉంటుంది. కానీ వారిని ఏ పదవులలోనయినా నియమించే అధికారం ప్రభుత్వానికి ఉంద'ని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఒకరు వ్యాఖ్యానించారు.



అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మని ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు రామారావ్ పటేల్, పాల్వాయి హరీష్ బాబు, దన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ నాయకులు.






## అన్న ఎన్టీఆర్‌ను టచ్ చేస్తే తీవ్ర పరిణామాలు

- గుంటూరులో స్టేడియం పేరు మార్పు శిలాఫలకాల కూల్చివేత
- ఎన్టీఆర్ జిమ్‌గా నామకరణం చేసిన బ్రాహ్మణ చైతన్య వేదిక
- పాల్గొన్న వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు

**అమరావతి:**

ఎవరైనా అన్న ఎన్టీఆర్‌ను టచ్ చేయాలని చూస్తే తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ హెచ్చరించారు. నగరం నడిబొడ్డున బృందా వన్ గార్డెన్స్‌లో ఎన్టీఆర్ స్టేడియం పేరు మార్చాలని వైసీపీ సైకోలు చేసిన కుట్రను ఏపీ బ్రాహ్మణ చైతన్య వేదిక న్యాయ పోరాటం ద్వారా సమర్ధవంతంగా తిప్పికొట్టారు. ఇందులో భాగంగా శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియంలో నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ మూకలు ఏర్పాటు చేసిన పేరు మార్పు శిలా ఫలకాలను వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు ధ్వంసం చేశారు. ఆ తర్వాత ఆ నూతన భవనానికి ఎన్టీఆర్ జిమ్‌గా నామకర ణం చేసి పెద్ద అక్షరాలతో బిల్డింగ్ బయట బోర్డు అమర్చారు. ఈ సందర్భంగా శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ స్టేడియంలో నూతన భవనానికి వైఎస్సార్ జిమ్, వైఎస్సార్ స్టేడియంగా పేరు మార్చేందుకు కుట్ర పన్నడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. దీనిపై బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశామని, నిర్మాణం ఆపకుండా




మున్సిపల్ అధికా రులు, వైసీపీ ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణం చేపట్టారని తెలిపారు. హైకోర్టులో పిల్ పెండిరగ్‌లో ఉండగా రాష్ట్ర మాజీ మంత్రి విడుదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, టీడీపీ ఓట్లతో గెలిచిన పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి, మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి తదితరుల పేర్లతో శిలాఫలకాలు ప్రారంభించి ఎన్నికల కోడ్‌ను కూడా ఉల్లం ఘించారని ధ్వజమెత్తారు. వారిపై ఎన్నికల కమిషన్ నేటి వరకు చర్యలు తీసుకో లేదని తెలిపారు. జగన్ రాక్షస పాలనలో గుంటూరు నగరంలో అరాచకాలకు ఇది ఒక పరాకాష్ట అని పేర్కొన్నారు.

### నిధులను కూడా కాజేశారు...

టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఈ స్టేడియాన్ని కౌన్సిల్లో తీర్మానం చేసి ఎన్టీఆర్ స్టేడియంగా పేరు పెట్టారని వివరించారు. కార్పొరేషన్‌లో 49 లక్షలు ఈ భవన నిర్మాణానికి కేటాయింపులు చేస్తే మున్సిపల్ రికార్డులలో ఎక్కువ నిధులు కేటా యించినట్లుగా చూపబడిరదన్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని కాజేసి దుర్వినియోగం చేశారని, తక్షణమే ఆడిట్ చేయించి ప్రభుత్వ విచారణ చేసి ఆ డబ్బును మరలా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు తెచ్చే విధంగా నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ చైతన్య వేదిక అనేది ఒక బ్రాహ్మణ కులం కోసం మాత్రమే పనిచేసేది కాదని, అన్ని సామాజిక వర్గాలు, మత వర్గాలు, ముఖ్యంగా టీడీపీ కోసం, ప్రజా సమస్యలపైన పోరాడుతుందన్నారు. ఎన్టీఆర్ పట్ల ఎవరు అవమానకరంగా ప్రవర్తించినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, మాజీ యువత అధ్యక్షుడు కొమ్మినేని సాంబశివరావు, సవరం రోహిత్, షేక్ ఖాదర్ బుడే, షేక్ జిలాని, షేక్ బాజీ, తెలగతోటి సుధీర్, జొన్నలగడ్డ ఉదయ భాను, నల్లపనేని అమర్నాథ్, కొనకళ్ళ సత్యం, వలివేటి కృష్ణ, బెల్లంకొండ జయచంద్ర, బ్రాహ్మణ సంఘ నాయకులు కొప్పర్తి సీతారమేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎండపల్లి శబరి, వంగవీ టి చైతన్య, చిలుమూరు ఫణి, నందివెలుగు చందు, వడ్డమాను ప్రసాదు, మరియు కనపర్తి శ్రీనివాసరావు, నూతలపాటి గోపి, తెలుగుయువత నరేష్ గుత్తికొండ శ్రీనివాస్, ఎన్టీఆర్ వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు లేసి పురోహితులు పూజా కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమం ప్రారంభం నుండి చివరి వరకు తప్పెట్లు, తీన్మార్లతో బృందావన్ గార్డెన్ సెంటర్‌ను మోత పుట్టించారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 10, జూన్ 2024




కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్..



## కొడాలి కబ్జా చేసిన భూమి తిరిగి స్వాధీనం

- అరాచకాలు నశించాలని బాధితుల నినాదాలు
- గుడివాడ నుంచి తరిమికొడతామని హెచ్చరిక

**గుడివాడ:**
కొడాలి నాని కబ్జా చేసిన తొమ్మిది ఎకరాల భూమిని బాధితులు స్వాధీనం చేసుకున్నారు. రెండు జేసీబీలతో కబ్జా చేసిన భూమి చుట్టూ ఉన్న కంచెలను తొలగించారు. కొడాలి నాని అరాచకాలు నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ బిడ్డల భవిష్యత్ కోసం కొనుక్కున్న భూమిని తన అనుచరులతో కొడాలి నాని కబ్జా చేశాడు. ఇదేంటి అని ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు పెట్టి వేధించడమే కాకుండా తమపై దాడి చేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోలీసులను వేడుకున్నాం... కోర్టులను ఆశ్రయించాం... ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగాం..అయినా మాకు న్యాయం దక్కలేదని తెలిపారు. వెనిగండ్ల రాము వల్లే నేడు మాకు న్యాయం జరిగిందని తెలిపారు. అందరినీ 420 అనే కొడాలి నానినే అసల్కైన 420 అని, గుడివాడ నుంచి తరిమికొడతామని హెచ్చరించారు. మరలా కొడాలి నానిని రాజకీయాల్లోకి రాకుండా చేస్తామని తెలిపారు. ఆశలు వదిలేసుకున్న తరుణంలో మా పాలిట దైవంలా వెనుగండ్ల రాము అండగా నిలబడ్డారు. ఇటువంటి మంచి వ్యక్తులు గుడివాడకు శాశ్వత ఎమ్మెల్యేగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.


## పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను..

- కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం
- అనంతరం చంద్రబాబుకు నమస్కరించిన పెమ్మసాని

**గుంటూరు:**
'డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను.. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని' అంటూ గుంటూరు పార్లమెంట్



టీడీపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఏడు దేశాల అధ్యక్షులు, దేశ, రాష్ట్ర నాయకులు తరలి వచ్చారు. పెమ్మసాని ప్రమాణస్వీకారం అనంతరం చంద్రబాబు వైపు చూస్తూ కృతజ్ఞతకొద్దీ ఆయనకు నమస్కరించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు యావత్



గుంటూరు పార్లమెంటు ప్రజలు టీవీల ముందు వాలిపోయారు. ఆదివారం ఉదయం నుంచి అభిమానులు, కార్యకర్తలు గుంటూరు, నరసరా వుపేట జిల్లాల్లో ఆయన ప్రమాణస్వీకారం కోసం వేచి చూశారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత గుంటూరు పార్లమెంటుకు కేంద్రం మంత్రి పదవిని తీసుకొచ్చిన పెమ్మసాని చంద్రశేఖర్‌కు పార్లమెంటు ప్రజలతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ కాషాయ దళపతికి మోదీ పట్టం

- బండి సంజయ్‌కు మంత్రి పదవి.. సామాన్యుడికి భరోసా
- కష్టపడే కార్యకర్తకు దక్కిన గౌరవమిది
- ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలు అసామాన్యం
- ప్రజాసంగ్రామ యాత్రతో కేసీఆర్ సర్కార్‌పై ఉద్యమాలు
- బండి రాజకీయ జీవిత ప్రస్థానమంతా ఒడిదుడుకులే
- ఎమ్మెల్యేగా ఓడించినా వీడని హిందుత్వ వాదం
- నమ్మిన సిద్ధాంతం కోసం ఎందాకైనా తెగించే మనస్తత్వం
- కార్యకర్తల పిలుపు కోసం పరితపించే అభిమానధనుడు
- హిందుత్వ ఐకాన్‌కు కేంద్రమంత్రి పదవిపై సంబరాలు
- కార్యకర్తల్లో ఉప్పొంగుతున్న ఉత్సాహం



**హైదరాబాద్:**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు కేంద్ర మంత్రి పదవిపై తెలంగాణలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ కాషాయ దళపతిగా పిలుచుకునే బీజేపీ కార్యకర్తల ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా వారు భావిస్తున్నారు. పార్టీలో కార్యకర్తగా చేరింది మొదలు ఏ పదవిలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేయడమే లక్ష్యంగా పనిచేసిన బండి సంజయ్‌కు అమాత్య పదవి లభించడంపై కరీంనగర్ పార్లమెంట్ ప్రజల్లోనూ సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి.

### మారుమూల పల్లెల్లోనూ కాషాయ జెండా

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో పట్టణాలకే పరిమితమైన బీజేపీని మారుమూల పల్లెల్లోకి విస్తరింపజేయడంలో బండి సంజయ్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో 16 వందల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేసి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారని, కేసీఆర్ పాలన అంతానికి పాదయాత్రతోనే అడుగులు పడ్డాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఆనాడు గొంతెత్తి ప్రశ్నించడానికే వీల్లేకుండా నిరసనలపై ఉక్కుపాదం మోపిన కేసీఆర్ సర్కార్‌పై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ఉద్యమాలు చేసేందుకు వెనుకాడిన సమయంలో బీజేపీ రాష్ట్ర రథసారథిగా కార్యకర్తలను ఏకోన్ముఖులను చేసి రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళల సమస్యలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ పేదలు ఎదుర్కొంటున్న కష్టాలపై అడుగడుగున పోరాటాలు చేశారు. బీజేపీని ఇంటింటికీ పరిచయం చేశారు. గత ఐదేళ్ల పాటు కుటుంబానికి కూడా దూరమయ్యారు.

### ప్రజా సమస్యలపై ఎంతకైనా తెగించే తత్వం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్యకర్తల కోసం ఎందాకైనా తెగించే మనస్తత్వం బండి సంజయ్ సొంతం. నిరంతరం ప్రజల్లో ఉండటం... నిత్యం కార్యకర్తలతో కలిసి నడవడం ఆయన ప్రత్యేకత. ఎంపీగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ లాఠీచార్జ్‌లు, కేసులు, అరెస్టులకు లెక్క చేయని చరిత్ర. రైతులకు భరోసా ఇచ్చేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళుతుంటే నాటి అధికార పార్టీ మూకలు రాళ్ల దాడికి తెగబడినా వెనుకంజ వేయకుండా ధీటుగా ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన ధీశాలి. రైతుల పక్షాన అనేక దీక్షలు చేపట్టారు. నిరుద్యోగ మార్చ్ పేరుతో జిల్లాల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టి వారి కోసం పోరాడారు. ఈ పోరాటాలతో బెంబేలెత్తిన నాటి కేసీఅర్ సర్కార్ టెన్త్ హిందీ పేపర్ లీకేజీ కేసులో అర్ధరాత్రి పోలీసులను ఇంటికి పంపి అక్రమంగా అరెస్టు కూడా చేయించారు. అయినా వెనుకంజ వేయకుండా ఉద్యమించారు. 317 జీవోను సవరించాలని ఉద్యోగుల పక్షాన పోరాడి సర్కార్‌ను గడగడలాడిరచారు. కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో దీక్ష చేస్తుండగా పోలీసులను పంపి గ్యాస్ కట్టర్లతో ఆఫీస్ గేట్లను ధ్వంసం చేయించి అరెస్ట్ చేసి బీజేపీని కట్టడి చేయాలని చూశారు. అయినా వెరవని సంజయ్ కేసీఅర్ సర్కార్‌పై అలుపెరగని పోరాటాలు చేసి నాటి ప్రభుత్వ పతనంలో అత్యంత చురుకైన పాత్ర పోషించారు.

### నమ్మిన సిద్ధాంతాన్ని వీడని ధీశాలి

కేంద్రంలో అధికారంలో ఉన్నా ఎంపీగా కొనసాగుతూ ప్రజా సమస్యలపై పోరాడి రెండు సార్లు జైలుకు కూడా వెళ్లారు. ప్రజల కోసం, కార్యకర్తల కోసం కొట్లాడి భారతదేశంలోనే అత్యధిక కేసులు ఎదుర్కొంటున్న ఎంపీ కూడా బండి సంజయ్ మాత్రమే కావడం గమనార్హం. అట్లాంటి వ్యక్తికి మోదీ కేబినెట్‌లో చోటు దక్కడంతో కార్యకర్తల భావోద్వేగంతో ఉప్పొంగిపోతున్నారు. నిజానికి బండి సంజయ్ రాజకీయ జీవిత ప్రస్థానాన్ని పరిశీలిస్తే ఆయన రాజకీయ జీవితమంతా ఆటుపోట్లమయమే. కరీంనగర్‌లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన బండి సంజయ్ సామాన్య బీజేపీ కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగారు. రెండు సార్లు కార్పొరేటర్‌గా గెలిచిన బండి సంజయ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. కరీంనగర్ పట్టణంలో ముస్లిం ప్రజలు నివసించే ప్రాంతంలో గంప గుత్తగా వ్యతిరేకంగా ఓట్లు వేస్తున్నప్పటికీ ఆయన ఏనాడూ హిందుత్వ భావజాలాన్ని వీడలేదు. ఓట్ల కోసం, పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం తను నమ్మిన సిద్ధాంతాన్ని ఏనాడూ పక్కన పెట్టలేదు. ఎన్ని అవమానాలు ఎదురైనా అధిగమిస్తూ ముందుకు సాగారు. అందుకే కార్యకర్తలకు ఆయన 'హిందుత్వ ఐకాన్'గా మారారు.

### అధ్యక్ష పదవి నుంచి తొలగింపు.. కార్యకర్తల్లో పెల్లుబుకిన నిరసనలు

2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 89 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో ఎంపీగా గెలిచారు. ఆ తరువాత బీజేపీ రాష్ట్ర పగ్గాలు చేపట్టిన బండి సంజయ్ రాష్ట్రమంతా సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేస్తూ బీజేపీపీ రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ను అనూహ్యంగా రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించడం రాష్ట్రంలోపెను సంచలనమైంది. ముఖ్యంగా కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నంత కాలం రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మారి బీఆర్ఎస్‌కు బీజేపీయే ప్రత్యామ్నాయం అనే స్థాయికి తీసుకెళ్లారు. అయితే అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించిన ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆశించి న స్థాయిలో సీట్లను సాధించలేకపోయిందని సొంత పార్టీ నేతలే బాహాటంగా వ్యాఖ్యానించా రంటే సంజయ్ పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించాక జాతీయ ప్రధాన కార్యదర్శి వంటి ఉన్నత పదవిని కట్టబెట్టినప్పటికీ కార్యకర్తల్లో అసంతృప్తి తగ్గలేదు. అందుకే కేంద్ర మంత్రి పదవి దక్కగానే బీజేపీలో కష్టపడే కార్యకర్తలంతా తమకు దక్కిన గౌర వంగా సంబరా లు చేసుకుంటున్నారు. నిరంతరం ప్రజల కోసం తపించే బండి సంజయ్‌కు కేంద్రంలో ఏ శాఖ అప్పగించినా సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు ఆ శాఖ ద్వారా ప్రజలకు ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా పనిచేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదని చెబుతున్నారు. ముఖ్యంగా తనను ఈ స్థాయికి తీసుకెళ్లిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారిస్తారన్న నమ్మకం తమకుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### బండి సంజయ్‌కుమార్ ప్రొఫైల్

పేరు: బండి సంజయ్‌కుమార్
పుట్టిన తేదీ: 11-7-1971

తల్లిదండ్రులు: బండి నర్సయ్య-శకుంతల
అక్క : శ్కైలజ
అన్నలు : బండి శ్రవణ్‌కుమార్
బండి సంపత్‌కుమార్
భార్య: బండి అపర్ణ(ఎస్‌బీఐ ఉద్యోగిని)
కుమారులు: సాయి భగీరథ్, సాయి సుముఖ్
మతం: హిందువు
కులము: మున్నూరుకాపు(బీసీ-'డి')

**ప్రస్తుత బాధ్యతలు:**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు.

**గతంలో చేపట్టిన బాధ్యతలు:**

- రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవకుడిగా..అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో పట్టణ కన్వీనర్, పట్టణ ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు.
- ది కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో రెండు పర్యాయాలు (1994-1999బీ 1999-2003) డైరెక్టర్‌గా పనిచేశారు.
- బీజేపీ జాతీయ కార్యాలయం ఢల్లీలో ఎన్నికల ప్రచార ఇన్‌చార్జ్
- భారతీయ జనతా యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ అధ్యక్షుడిగా, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, జాతీయ కార్యదర్శిగా సేవలందిస్తూ కేరళ, తమిళనాడు ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కూడా పనిచేశారు.
- ఎల్.కె.అద్వానీ చేపట్టిన సురాజ్ రథయాత్రలో వెహికల్ ఇన్‌చార్జిగా..
- కరీంనగర్ నగర పాలక సంస్థగా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిగా 48వ డివిజన్ నుంచి బీజేపీ కార్పొరేటర్‌గా, రెండవసారి అదే 48వ డివిజన్ నుంచి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించారు.
- వరుసగా రెండుసార్లు కరీంనగర్ నగర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు.
- 2014 కరీంనగర్ అసెంబ్లీకి పోటీ 52 వేల పైచిలుకు ఓట్లతో ద్వితీయస్థానం
- 2019 కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా 66009 ఓట్లతో ద్వితీయస్థానం
- 2019 కరీంనగర్ ఎంపీగా 96 వేల మెజార్టీతో ఘనవిజయం
- 2019 ఓబీసీ వెల్ఫేర్ పార్లమెంట్ కమిటీ మెంబర్‌గా నియామకం
- 2019 అర్బన్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీ మెంబర్‌గా నియామకం
- 2019 టుబాకో బోర్డు మెంబర్‌గా నియామకం
- 2019 మైనారిటీ అఫైర్స్ స్టేట్ లెవెల్ కమిటీ మెంబర్‌గా నియామకం
- 2020 ఎయిమ్స్ బీబీనగర్ బోర్డు మెంబర్‌గా నియామకం
- 2020 బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం
- 2023 బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకం
- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 89000 ఓట్లు సాధించారు.
- 2024 జాతీయ కిసాన్ మోర్చా ఇన్‌చార్జిగా నియామకం
- 2024 కరీంనగర్ ఎంపీగా 2.25 లక్షలకుపైగా మెజారిటీతో గెలుపు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 10, జూన్ 2024





## లారీలో 70 టన్నుల బూడిద పడుతుందా?

- పొన్నర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- పాడి కౌశిక్‌రెడ్డి దుష్ప్రచారం సిగ్గుచేటు
- ఆరోపణలను నిరూపిస్తే దేనికైనా సిద్ధం
- ఉద్యమ నాయకుడిపై ఉద్యమ ద్రోహి అక్కసు
- రవాణా మంత్రిగా ఆయన సేవలు అద్వితీయం
- ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్

హైదరాబాద్: రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు. ఆదివారం గాంధీ భవన్‌లో మీడియా సమవేశంలో కౌశిక్‌రెడ్డి ఆరోపణలను ఖండించారు. ఫ్లైయాష్ తరలిం చి రోజుకు 50 లక్షలు అక్రమంగా సంపాదిస్తున్నారని నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని, ఆయన నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. లారీ డ్రైవర్లు వారి కాల కృత్యాలు తీర్చుకోవడానికి రోడ్డు పక్కన లారీలను నిలుపగా డ్రైవర్లపై దౌర్జన్యం చేస్తూ లారీల్లో అక్రమ రవాణా జరుగుతుందని బెదిరింపులకు పాల్పడటం ఎంత వరకు సమంజసమో కౌశిక్ రెడ్డి జవాబు చెప్పాలన్నారు. నికార్సైన ఉద్యమ నాయకుడిపై ఒక ఉద్యమ ద్రోహి ఇలాంటి ఆరోపణలు చేయడం, అక్కసు వెలిబుచ్చడం సిగ్గుచేటని పేర్కొన్నారు. లారీలో బూడిద ఎన్ని టన్నులు పడుతుందో అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని 32 టన్నుల వాహనంలో 70 టన్నుల బూడిద తరలిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేశారు. 32 టన్నుల లారీలో 32 టన్నుల బూడిద కూడా పట్టదని తెలుసుకోవాలని, 70 టన్నులు పడుతుందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. పొన్నంకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కౌశిక్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, మరోసారి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే బుద్ధి చెబుతామని హెచ్చ రికలు జారీ చేశారు. ఈ సమావేశంలో సందమల్ల బాబు, బత్తిని రవీందర్ గౌడ్, సందమల్ల నరేష్, దుబాసి బాబు, జంగా అనిల్ కుమార్, దాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఇంజనీరింగ్ టెండర్లలో
# భారీ కుంభకోణం

- "రివర్స్ టెండరింగ్" పేరుతో స్వామికే పంగనామాలు
- తక్షణమే ఫైల్స్‌ను స్వాధీనం చేసుకోవాలి
- సీఐడీతో విచారణ జరిపించాలి
- బీజేపీ నాయకుడు నవీన్‌కుమార్ రెడ్డి



తిరుపతి: టీటీడీ ఇంజనీరింగ్ టెండర్లలో భారీ కుంభకోణం బీజేపీ నాయకుడు నవీన్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. సీఐడీ అధికారులు వెంటనే రంగంలోకి దిగి టీటీడీ ఇంజనీరింగ్ ఫైల్స్‌ను స్వాధీనం చేసుకుని విచారణ ప్రారంభించాలని, లేనిపక్షంలో కంప్యూటర్ల నుంచి తొలగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. టీటీడీలో "రివర్స్ టెండరింగ్" పేరుతో మూడు నామాల స్వామికే పంగనామాలు పెట్టారని, ధర్మారెడ్డి ధర్మకర్తల మండలి మెప్పుకోసం పనిచేసిన ప్రధాన గణాంకాధికారి, చీఫ్ ఇంజనీర్ ఇంజినీరింగ్ టెక్నికల్ అడ్వైజర్‌లను విచారిం చాలని డిమాండ్ చేశారు. తిరుపతిలోని డీఆర్ మహల్ దగ్గర గోవిందరాజ సత్రాలను ఆగమేఘాల మీద కూల్చివేసి పునర్నిర్మాణం కోసం 600 కోట్ల రూపాయలను ఒక్కసారిగా కమీషన్ల కోసం కేటాయించడం దుర్మార్గమన్నారు. టీటీడీలో ఐదేళ్లుగా ధర్మకర్తల మండలిలో ఇంజనీరింగ్ పనుల కోసం ఎన్ని కోట్లు మంజూరు చేశారు? ఎంత ఎక్సెస్ పర్సంటేజ్‌కు టెండర్లు ఆమోదించి కమీషన్లు దండుకున్నారో నిగ్గు తేల్చాలని కోరారు.

### కమీషన్ల కోసం ఏకంగా రూ.1500 కోట్ల బడ్జెట్

టీటీడీ ఇంజనీరింగ్ శాఖకు గతంలో ప్రతి ఏటా 150 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే ఇటీవల ఉన్నఫలంగా ఏకంగా రూ.1,500 కోట్లను టీటీడీ ప్రధాన గణాం కాధికారి ఎవరి అనుమతితో ఆమోదముద్ర వేశారో కాగ్‌తో ఆడిట్ జరిపించేలా ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. స్విమ్స్ హాస్పిటల్‌లో రెనోవేషన్, మెయింటెనెన్స్ పేరుతో కేటాయించిన సుమారు రూ.200 కోట్ల పనులపై సీఐడీ అధికారులు దృష్టి సారిస్తే భారీ కుంభకోణం వెలుగులోకి వస్తుందన్నారు. టీటీడీ లో శ్రీవారి సొమ్మును ఇంజనీరింగ్ పనుల పేరుతో మంచినీళ్లలా టేబుల్ అజెం డా కింద ఆమోదముద్ర వేసుకుని అధిక శాతానికి కొంతమంది కాంట్రాక్టర్లకు టెండర్లు కట్టబెట్టి కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు.

## గుంటూరు శ్రీమంతుడిని వరించిన అదృష్టం

- పెమ్మసానికి కేంద్ర మంత్రివర్గంలో చోటు
- రాజకీయ ప్రవేశంతోనే సంచలనం

గుంటూరు:
రాజకీయ ప్రవేశంతో సంచలన విజయం సాధించిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర మంత్రి వర్గంలోకి చోటు సంపాదించుకుని చరిత్ర సృష్టించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో డెల్టా ప్రాంతంలో నాడు కేంద్ర మంత్రిగా ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఉండే వారు. అయితే యాదృచ్ఛి కంగా ఆయన అల్లుడు కిలారి రోశయ్యపైనే పెమ్మసాని విజయకేతనం ఎగురవేశారు. అనూహ్యంగా కేంద్రంలో మంత్రిగా అవకాశం దక్కించుకున్నారు. భారతదేశంలో ధనవంతు డైన ఎంపీగా పేరొందిన పెమ్మసాని మన గుంటూరు ఘాటు మిరప గళాన్ని పార్లమెంటులో వినిపించనున్నారు. చంద్రబాబుకు ఎవరిపైనైనా నమ్మకం కావా లంటే చాలా కష్టపడాలి. కానీ, అవేమీ పెమ్మసానికి అవసరం లేకుండానే తొలి విజయంతో అధినేత మనసుతో పాటు మంత్రి పదవి దక్కించుకోవటం విశే షం. చిన్నబాబు విజయంలో పాలుపంచుకోవటంతో పాటు అధినేత ఆశీస్సు లతో సంపదలోనే కాదు...పదవులలో కూడా తొలి వరసలోనే ఉండటంతో ఆయన సొంత నియోజకవర్గం తెనాలి బుర్రిపాలెంలో హర్షాతిరేకాలు పెల్లుబుకుతున్నాయి. ఆయన సహకారంతో రాష్ట్రంలో ఏ రంగంలో ముందుకు సాగు తుందో చూడాలని అప్పుడే ఆసక్తికర చర్చ జరుగుతోంది.



## డెస్టినేషన్ వెడ్డింగ్ హబ్‌గా తెలంగాణ

- గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం
- పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి




హైదరాబాద్:
ప్రకృతి రమణీయతకు ప్రతీకగా నిలిచే తెలంగాణను డెస్టినేషన్ వెడ్డింగ్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూప ల్లి కృష్ణారావు తెలిపారు. ఆదివారం బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో 3వ సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం వివాహ వేడుకలకు గమ్యస్థానంగా ఉన్నప్పటికీ హైదరాబాద్, దాని చుట్టు పక్కల ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, రిసార్టుల్లో మాత్రమే నిర్వహిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌కు ఆవల ఎన్నో సుందరమైన ప్రదేశాలు, పుష్కలమైన వనరులు ఉన్నాయని తెలిపారు. చారిత్రక ప్రాముఖ్యత, పచ్చని కొండల నడుమ ఉన్న సాగర్ తీరం డెస్టినేషన్ వెడ్డింగ్‌కు అనువైన ప్రాంతమని, అదేవిధంగా కృష్ణా నదీ తీరాన కొల్లాపూర్‌లోని సోమశిల బ్యాక్ వాటర్ కూడా అద్భుతమైన కేంద్రమని, ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### గ్లోబల్ టూరిజం లక్ష్యంగా అడుగులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను గ్లోబల్ టూరి జం హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మెడికల్ టూరిజం, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, స్పిరిచ్యువల్ టూరిజం (ఎంఐసీఈ) సహా వివిధ టూరిజం రంగాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు. డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ప్రోత్సహించడానికి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల (పీపీపీ) ద్వారా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి పెట్టుబడిదారులను ఆకర్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పర్యాటక శాఖ అభివృద్ధితో ఆదాయం పెరగడంతో పాటు యువతకు గణనీయ మైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ రమేష్‌నాయుడు, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, హైటెక్స్ హెడ్ శ్రీకాంత్, ఎస్ఐడబ్ల్యూపీసీ కన్వీనర్ శ్రవణ్ మాదిరాజు, టీసీఈఐ కన్వీనర్ రామ్ కె ముప్పన, టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కో-కన్వీనర్లు హరీష్‌రెడ్డి, కుమార్ రాజా, డాక్టర్ సౌరభ్ సురేఖ, సుధాకర్ యరబడి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఏపీ ప్రత్యేక ప్రతినిధిగా కనకమేడల?


- సీనియర్ల మద్దతు కూడా ఆయనకే


(మార్తి సుబ్రహ్మణ్యం)

రాజ్యసభ మాజీ ఎంపి, న్యాయవాది కనకమేడల రవీంద్ర కుమార్‌ను ఢిల్లీలో ఏపీ ప్రత్యేక ప్రతినిధిగా నియమించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఎన్నికల్లో ఆయన టీడీపీ తరఫున ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు వ్యవహారాలు పర్యవేక్షించారు. ప్రధానంగా ఎన్నికల సంఘంపై ప్రతిరోజూ ఒత్తిడి చేసి, అధికార వైసీపీపై ఫిర్యాదు చేసి, వాటిని దగ్గరుండి పర్యవేక్షించారు.

సుప్రీంకోర్టులో పోస్టల్ బ్యాలెట్ కేసు సందర్భంగా, ఆ కేసును కూడా పార్టీ తరఫున ఆయనే పరిశీలించారు. కాగా వివాదరహిత నాయకుడు, చంద్రబాబునాయుడుకు అత్యంత విధేయుడిగా పేరున్న కనకమేడల, కేంద్రప్రభుత్వ శాఖలతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనకు ఢిల్లీలో ఏపీ ప్రత్యేక ప్రభుత్వ ప్రతినిధి అవకాశం లభించవచ్చంటున్నారు. ఆమేరకు టీడీపీ సీనియర్ల మద్దతు కూడా ఆయనకే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

నిజానికి ఈ పదవికి మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు పేరు కూడా పరిశీలనలో ఉన్నప్పటికీ, ఆయన తెలంగాణ టీడీపీ కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్నారు. ఏపీ టీడీపీ కార్యకలాపాల్లో ఆయన భాగస్వామ్యం-పాత్ర తక్కువేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీకి సంబంధించి ఢిల్లీ వ్యవహారాల్లో గత ఐదేళ్ల నుంచీ.. కనకమేడల రవీంద్రకుమార్ చురుకుగా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నందున, ఢిల్లీలో ఏపీ ప్రత్యేక ప్రతినిధిగా కూడా ఆయనకే అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.






## ప్రమాణస్వీకారం ఎక్కడ జగన్: టీడీపీ సెటైర్లు

అమరావతి: ఈ ఎన్నికల్లో వైసీపీ భారీ విజయం సాధిస్తుందని వైసీపీ చేసిన ప్రచారంపై టీడీపీ ఎక్స్ వేదికగా సెటైర్లు వేసింది. జూన్ 9న విశాఖపట్నంలో సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు ప్రచారం చేసుకున్న పోస్టును షేర్ చేసింది. 'ఎక్కడికి రావాలో చెబితే మేం కూడా వస్తాం జగన్.. అసలుకే బస్సు, రైలు, ఫ్లైట్ టిక్కెట్లు దొరకడం లేదు, హోటల్స్ అన్నీ బుక్ అయిపోయాయని మీ బులుగు మీడియానే చెప్పింది' అంటూ వ్యంగ్యా స్త్రాలు సంధించింది.

## మెప్మా శాఖలో కీలక ఫైళ్లు మాయం!

- పెద్దఎత్తున నిధుల గోల్‌మాల్ ఆరోపణలు
- ప్రభుత్వం మారడంతో పీడీల్లో ఆందోళన
- ఫైళ్లు దాచేయాలని సిబ్బందికి ఆదేశాలు
- అదేపనిలో ఉన్న మెప్మా సిబ్బంది
- కలెక్టర్లు కూడా సహకరించారని విమర్శలు

అమరావతి:
రాష్ట్ర పట్టణ నిర్మూలన సంస్థ (మెప్మా) శాఖలో కీలక ఫైళ్లు మాయమైనట్లు తెలిసింది. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకుల చొరవతో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిని నిజం చేస్తూ ప్రభుత్వం మారగానే రాష్ట్రవ్యాప్తంగా మెప్మా శాఖలలో అధికారులు ఫైళ్లు మాయం చేసే పనిలో పడినట్లు సమాచారం. గుంటూరు, ఒంగోలు, విజయనగరం, నెల్లూరు, గోదావరి జిల్లాలలో పీడీలే భారీ స్కాములు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వివిధ జిల్లాలలో గత ప్రభుత్వ నాయకులను అడ్డు పెట్టుకుని కోట్లాది రూపాయలు మెప్మా సిబ్బంది కోట్లాడి రూపాయలు దండుకున్నారు. గుంటూరు జిల్లా మెప్మా పీడీగా పని చేసిన వెంకట నారాయణ పై అప్పట్లోనే పలు ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లా పీడీగా, గుంటూరు ఇన్‌చార్జ్‌గా వెంకటనారాయణ బాధ్యతలు వహిస్తున్నారు. కొంతమంది ఉద్యోగులు అడ్డుచెప్పగా పీడీల అండతో రెచ్చిపోయి మెప్మా సిబ్బంది గోల్‌మా ల్ చేసినట్లు సమాచారం. కొన్ని జిల్లాల్లో పీడీలకు జిల్లా కలెక్టర్లు సహకరించారని ఆరోపణలు వస్తున్నాయి. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయకముందే ఫైళ్లు మాయం చేయా లంటూ మెప్మా శాఖ కింది సిబ్బందికి... పీడీల నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం. జగన్ ప్రభుత్వంలో ఎక్కువ నిధులు విడుదల చేసిన వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాల్లో దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

6

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 10, జూన్ 2024




## దాచేపల్లిలో కూటమి భారీ విజయోత్సవ ర్యాలీ



గురజాల: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లిలో టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఘన విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. నారాయణ పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి దాచేపల్లి పట్టణంలోని బొడ్రాయి సెంటర్ వరకు భారీ ర్యాలీ జరిగింది. డీజేలతో టీడీపీ, జనసేన పాటలతో హెూరెత్తించారు. భారీ స్థాయిలో బాణసంచా కాల్చారు.

ఈ కార్యక్రమంలో కూట మి నాయకులు పగడాల భాస్కరరావు, బెల్లంకొండ బద్రి, అంబటి శేషగిరిరావు, నర్రా పుల్లయ్య, తోట వెంకట్, తోట వెంకటేశ్వర్లు, అంబటి మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



## గెలిచాం..ఇక అభివృద్ధి పరుగులు పెట్టిద్దాం

### నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట: ఎన్నో కష్ట నష్టాల కోర్చి పోరాడి అధికారంలోకి వచ్చాం. ఇక పై నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిద్దామని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు.

ఆదివారం ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గంలోని అధికారులు, ప్రజలు తరలివచ్చా రు. ఈ సందర్భంగా వారితో మాట్లాడారు. ఐదేళ్లు అభివృద్ధి లేక అధ్వానంగా తయారైన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తానని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, ఇతర కార్మికులు పడుతున్న అవస్థల నుంచి విముక్తి కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

జనసేన పీఏసీ సభ్యులు, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, హైకోర్టు సీనియర్ కౌన్సిల్ మెంబర్, హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కలిగినేడి చిదంబరం



## కాణిపాకం ఆలయంలో

# భక్తుల నిలువు దోపిడీ

- దర్శనాల పేరుతో దేవస్థాన అధికారుల లూటీ
- ప్రోటోకాల్ వీఐపీ దర్శనాల్లో వసూళ్ల పర్వం
- ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న భక్తులు



చిత్తూరు: సుదూర ప్రాంతాల నుంచి భక్తిశ్రద్ధలతో కాణిపాకం ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తులను దేవస్థానం నిలువు దోపిడీ చేస్తోంది. సాధారణంగా ఏ ఆలయాల్లో అయినా భక్తులను ఏ వ్యాపారులో, దళారులో మోసం చేసి దోపిడీ లకు పాల్పడు తుంటారు. అయితే అందుకు భిన్నంగా కాణిపాకం దేవ స్థానంలో ఆలయ అధికారులే తమ సిబ్బంది ద్వారా భక్తులను దోచుకుంటున్నారు. దేవ స్థానం వద్ద స్వామి దర్శనం కోసం ఉచిత దర్శనంతో పాటు రూ.51 శీఘ్రదర్శ నం, రూ.150 అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లను విక్రయిస్తుంటారు. అలాగే ప్రోటోకాల్ వీఐపీలకు వీఆర్వో కార్యాలయం ద్వారా ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేస్తుంటారు. అయితే ఆలయ అధికారులు ఇదే అదునుగా భావించి భక్తులను నిలువు దోపిడీ చేస్తూ ప్రతిరోజు లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు.

### సాధారణ భక్తులతోనే ప్రోటోకాల్ వీఐపీ దర్శనం

ప్రోటోకాల్ వీఐపీ దర్శనాలు ఏర్పాటు చేయాల్సిన వీఆర్వో కార్యాలయం సిబ్బం ది దేవస్థానం ఉన్నతాధికారుల ఆదేశాలు సూచనలు మేరకు రూ.500 టిక్కెట్లు, రూ.1000 టిక్కెట్లు విక్రయిస్తూ సామాన్య భక్తులతో పాటు దర్శనాలు కల్పిస్తు న్నారు. ఆలయంలో రూ.500 టిక్కెట్ తీసుకున్న భక్తులకు ప్రత్యేక దర్శనంతో పాటు సాధారణ ఆశీర్వచనం చేయాల్సి ఉంది. అలాగే వెయ్యి రూపాయలు టిక్కెట్ తీసుకున్న భక్తులకు ప్రత్యేక దర్శనంతో పాటు ప్రత్యేక ఆశీర్వచనం చేయాల్సి ఉంది. ఈ మేరకు పీఆర్ఓ కార్యాలయం ద్వారా ప్రతిరోజు 500 నుంచి 1500 టిక్కెట్ల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టికెట్లు తీసుకున్న భక్తులందరికీ ఆశీర్వచనం అందించకపోగా సాధారణ భక్తులతో పాటు లఘు దర్శనం మాత్రం కల్పిస్తుండ దంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించే భక్తుల పట్ల ఆలయ అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నా రని ఆరోపణలు ఉన్నాయి. తాజాగా రూ.500 టిక్కెట్ తీసుకున్న నెల్లూరు వాసులతో పాటు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ మహిళ ఈ నిలువు దోపిడీపై మీడి యా ముందు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు నాలుగు నెలలుగా దేవస్థానం వద్ద ఇదే తంతు కొనసాగుతోంది. ఆలయ ఉన్నతాధికారి ఆదేశాల మేరకే ఈ విధంగా నిలువు దోపిడీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

### ఫిర్యాదుకు సిద్ధమవుతున్న భక్తులు

గతంలో ప్రస్తుతం ఉన్న పంచామృతాభిషేకం టిక్కెట్లను మూడు కాలాల పాటు నిర్వహించకుండా ఏకకాలంలో నిర్వహించాలని ఉద్దేశంతో రూ.5000 టిక్కెట్ ధర నిర్ణయించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు గతంలో ఉన్న ఈవో సురేష్ బాబు నోటిఫికేషన్ జారీ చేశారు. ఆయనను దేవదాయ శాఖ ఉన్నతా ధికారులు వివరణ కోరుతూ ఆగమేఘాలపై ఇక్కడి నుంచి బదిలీ చేశారు.


అయితే ప్రతిరోజు లక్షలాది రూపా యలు భక్తుల నుంచి రూ.500లు, రూ.1000లు టిక్కెట్లు విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న ఆలయ ఉన్నతాధికారిపై దేవాదాయ శాఖ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నిలువు దోపిడీపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు, స్థానిక జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని భక్తులు తెలిపారు.



## కిషన్‌రెడ్డికి బీజేపీ నేతల అభినందన

దిల్లీ: గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో ఏర్పాటైన ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా మరోసారి అవకాశం పొందిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మండలి సభాపక్ష నేత కె.వి.ఎల్.ఎన్.రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాల్వాయి హరీష్‌బాబు ఢిల్లీలో కలిసి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## అతనంతే!



అతనంతే...
కలల్లో జీవించేస్తాడు
ఊహల్లో విహరించేస్తాడు
ఊహలకు ఊపిరిపోసి
బతికిస్తా చూడండంటూ
బయలుదేరుతాడుజి
అన్నట్లే
ఊహలకు ఊపిరిపోసి
ఊరి జనం ముందు నర్తింపజేస్తాడు

అతనంతే...
తలపుల్లో తేలిపోవడమే తప్ప
తల దించనంటాడు
తల వంచనంటాడు
అసలు ఆ మాటలకే అర్థం తేలీదన్నట్లు
ఇప్పుడే కొత్తగా వింటున్నట్లు
కనుబొమ్మలు పైకెగరేస్తాడు

అతనంతే...
అసాధ్యాలపై
అసిధారవ్రతం చేస్తాడు
సాధ్యం
తన కాళ్లకు సాగిలపడేలా చేస్తాడు
ఏం సాధించావని
ఎవరైనా ప్రశ్నిస్తే
ఏం సాధించమంటావో చెప్పమని
పొగరుగా ప్రశ్నిస్తారు...

అతనంతే...
వలవేసి సముద్రాన్ని
తీరానికి లాగేస్తానంటాడు
అందని ఆకాశాన్ని
అరచేత అందిపుచ్చుకుని
నింగికీ ఈడుకొస్తానంటాడు
అనుకున్నదే తడవు
అలుపెరగకుండా
వెనుదిరగకుండా
అలా...అల్కె సాగిపోతుంటాడు
నిత్య జీవన సమరంలో
మునిగి తేలుతుంటాడు...

అతనంతే...
ఎప్పటి నుంచో చూస్తున్నా
ఎత్తిన ఆ తల దించడానికి
నిటారు మనిషిని
నడి వీధిలో నిలబెట్టడానికి
మరకల మడుగులో ముంచెత్తడానికి
ఎన్నెన్ని ఆయుధాలు విసిరారో
ఎంతమంది ఎంతగా ప్రయత్నించారో
ఒక్కట్కైనా అవి
అతడి దరిదాపులకు చేరితేనా
కూసింతైనా అతడ్ని కదిలిస్తేనా
కాసింతైనా అతడ్ని కలవరపెడితేనా...

అతనంతే...
చూడటానికేమోజి
కొండంత మనిషి
ఓ బడుగు గుండె బరువెక్కినా
ఓ పేద పేగు ఆకలి కేకేసినా
ఓ నిర్భాగ్యుడి నిట్టూర్పు వినిపించినా
కన్నీటి చుక్కై కరిగిపోతాడు
అండగా తానే నీడగా మారి
గరీబుల గొడుగై కప్పేసుకుంటాడు
ఆ దారికి ఎవరడ్డొచ్చినా సరే
దేవుళ్లూ...దయ్యాలూ...దండెత్తినా
చలించడు సరికదా..
ఉప్పెనై విరుచుకుపడతాడు
ఊరవతల దాకా
తరిమి తరిమి కొడతాడు..

అతనంతే...
నిజాన్ని...నిర్భీతిని
నిలువెత్తు బొట్టుగా దిద్దుకున్నోడు
వేనవేల గుండెల్లో
దీపమై వెలుగుతూ
వేనవేల జీవితాలను
వెలిగిస్తున్నోడుజి
జన తీర్థానికి
నిలువెత్తు సంతకమైనోడు
ఆరడుగుల్కైనా లేని
అతని సామాన్యుడు

అతను
ఏమైనా చేయగలడు
ఏద్కైనా సాధించగలడు

అతనంతే....
(నాకు, నాలాంటి ఎంతోమంది
అనామకులు అక్షరాలను ఆయుధంగా
చేసుకోవడం ఎలాగో నేర్పి
ఎంతోమంది
మెరికలను తీర్చిదిద్దిన అక్షర
కృషీవలుడు...
ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్
శ్రీ రామోజీరావు గారికి...)

- ఎ.కిశోర్‌బాబు

8754995544

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 10, జూన్ 2024





## ఏపీ అభివృద్ధే మాకు ముఖ్యం
– రామ్మోహన్

**శ్రీకాకుళం:** కేంద్ర కేబినెట్లో చేరడానికి తాము ఎలాంటి డిమాండ్లు చేయలేదని శ్రీకాకుళం టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. ఏపీ అభివృద్ధే మాకు ముఖ్యం. చాలాకాలం తర్వాత కేంద్రమంత్రి పదవి దక్కింది. కేంద్రంతో సఖ్యతే మాకు ముఖ్యం. మా మధ్య దృఢమైన సంబంధాలు ఉన్నాయి. కాబట్టి చర్చలు జరిపిన తర్వాతే ఏదైనా నిర్ణయాలు తీసుకుంటాం.

రిజర్వేషన్ల అంశంలో మా ఆలోచనలో మార్పు లేదు అని స్పష్టం చేశారు.



## సమాచార శాఖలో నిధుల దుర్వినియోగం
- కమిషనర్‌పై స్టేషన్‌లో ఫిర్యాదు

**నంద్యాల:** గత ప్రభుత్వ హయాంలో నిధులను పక్కదారి పట్టించారన్న ఆరోపణలపై సమాచార శాఖ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డిపై నంద్యాల టూటౌన్ పోలీసుస్టేషన్లో సీనియర్ పాత్రికేయుడు చలం బాబు ఫిర్యాదు చేశారు. సీఐ రాజారెడ్డి ఫిర్యాదును స్వీకరించారు. ఎస్పీ దృష్టికి తీసుకుని వెళ్లి కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.

## పెనమలూరులో ట్రాఫిక్ ఏఎస్సై బైక్ చోరీ

**పెనమలూరు:** పట్టణంలో ట్రాఫిక్ ఏఎస్సై ద్విచక్రవాహనం చోరీకి గురైంది. తాడిగడపకు చెందిన భగవతి పెనమలూరు పోలీసుస్టేషన్‌లో ట్రాఫిక్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వారంరోజుల కిందట సమీపంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లాడు. అక్కడ తన బైకును నిలిపి తాళం వేసి తర్వాత రోజు ఉదయం వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. దాంతో పెనమలూరు పోలీ సులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామోజీ అంతిమయాత్రలో నారా లోకేష్

**అమరావతి:** రామోజీరావు అంతిమయాత్రలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు నాకు మార్గదర్శకులు. రైతు కుటుంబం నుంచి అధికార



పార్టీలను ప్రశ్నించే స్థాయికి వచ్చిన రామోజీరావుది ఓ చరిత్ర. నా లాంటి యువతకు ఆయన స్ఫూర్తి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజల గొంతు వినిపించే తత్వం ఆయనది. ప్రజా వ్యతిరేక విధాన నిర్ణయాలు ఏ ప్రభుత్వం తీసుకున్నా సహించే వారు కాదు. ఏ రంగంలో చేయి పెడితే ఆ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దారు.

ప్రజలకు అండగా ఉండి సేవ చేస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురమ్మని నాకు నిత్యం ఇచ్చే సూచన ఎప్పటికీ మరువను. రామోజీరావు మన మధ్య లేక పోవడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.

## వెల్దుర్తిలో టీడీపీ కార్యకర్త దారుణ హత్య
- వేటకొడవళ్ల హతమార్చిన వైసీపీ వర్గీయులు
- భయాందోళనలో బొమ్మిరెడ్డిపల్లె వాసులు
- గ్రామాన్ని సందర్శించిన కర్నూలు ఎస్పీ

**కర్నూలు:** జిల్లాలోని వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లెలో హై టెన్షన్ నెలకొంది. టీడీపీకి చెందిన గౌరీనాథ్ చౌదరి దారుణ హత్యకు గురయ్యాడు. వైసీపీ వర్గీయులు వేట కొడవళ్లతో నరికి హత్య చేశారు. పామయ్య, రామకృష్ణ, తదితరులు కొడవళ్లతో దాడి చేసి హతమార్చినట్లు సమాచారం. దాంతో బొమ్మిరెడ్డిపల్లె గ్రామస్థులు భయాందోళనతో ఉన్నారు. ఎన్నికలు పూర్తయి వారం కాక మునుపే హత్య జరగడంతో మండలంలో హైటెన్షన్ నెలకొంది. బొమ్మిరెడ్డి పల్లె గ్రామాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ సందర్శించారు. గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేయించారు.

## యాత్రికుల బస్సుపై ఉగ్రవాదుల కాల్పులు
- జమ్మూ కాశ్మీర్‌లో ముగ్గురి మృతి

జమ్మూ కాశ్మీర్‌లో యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ముగ్గురు మృతిచెందారు. శివఖోడా ఆలయం నుంచి కత్రాకు తిరిగి వస్తున్న బస్సుపై ఆదివారం మధ్యాహ్నం రైసి జిల్లాలో ఉగ్రవాదులు దాడి చేశారు. రాజౌరి, పూంచ్/రియాసీ ఎగువ ప్రాంతాల్లో దాక్కున్న ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. మృతుల సంఖ్య ఎక్కువగానే ఉండొచ్చని తెలుస్తుంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






## గుంటూరులో తెలుగు మహిళల విజయోత్సవ వేడుకలు

**గుంటూరు:** నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా గల్లా మాధవి 51 వేలకు పైగా మెజారిటీతో గెలిచిన సందర్భంగా మహిళలు విజయోత్సవ వేడుకల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గల్లా మాధవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీ నుంచి కేంద్ర మంత్రులుగా ముగ్గురు ప్రమాణస్వీకారం

**న్యూఢిల్లీ, మహానాడు:**

కన్నుల పండువగా జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయగా, కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు సైతం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏపీ నుంచి తెలుగుదేశం తరుపున కేంద్ర మంత్రిగా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు పెమ్మసాని చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేయగా,







బీజేపీ నుంచి భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

**కింజరాపు రామ్మోహన్‌నాయుడు...**

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు విజయలక్ష్మి, ఎర్రన్నాయుడు. బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన రామ్మోహన్ వయస్సు 36 సంసవత్సరాలు. ఆయనకు భార్య శ్రావ్య, కుమార్తె ఉన్నారు. తండ్రి దివంగత ఎర్రన్నాయుడు 2012 నవంబర్ 2న రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తర్వాత రామ్మోహన్ నాయుడు రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో సైకిల్ యాత్ర చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు చేరువయ్యారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం తరపున తొలిసారి పోటీచేసి లక్షా 27 వేల ఓట్లకుపైగా మెజార్టీలో శ్రీకాకుళం ఎంపీగా గెలుపొందారు. 2019లో సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 5 అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం ఓటమిపాలయినా..ఆయన మాత్రం ఎంపీగా గెలిచి పట్టు నిలుపుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 3 లక్షల 27వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**పెమ్మసాని చంద్రశేఖర్**

గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెంలో జన్మించిన పెమ్మసాని చంద్రశేఖర్ తల్లిదండ్రులు సువర్చల, సాంబశివరావు. MBBS, MD పూర్తిచేసిన చంద్రశేఖర్ వయసు 47 ఏళ్లు. భార్య డాక్టర్ శ్రీరత్న. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. చంద్రశేఖర్ తండ్రి సాంబశివరావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. వ్యాపారరీత్యా నరసరావుపేటలో స్థిరపడ్డారు. మాధురి సాంబయ్యగా నరసరావుపేట ప్రాంత ప్రజలకు చిరపరిచితులు. చంద్రశేఖర్ ఎంసెట్‌లో 27వ ర్యాంకు సాధించి, ఉస్మానియా మెడికల్ కళాశాలలో MBBS సీటు సాధించారు. పీజీ చదవడం కోసం అమెరికా వెళ్లిన ఆయన అక్కడ యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామ్ పూర్తి చేయడంతో అక్కడే స్థిరపడ్డారు. ఇక 2014లో నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఆయన పేరు ఖారరైనా రాజకీయక పరిణామాల నడుమ రాయపాటి సాంబశివరావు బరిలోకి దిగారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరపున గెలిచి మొదటి ప్రయత్నంలోనే కేంద్ర మంత్రి అయ్యారు.

**భూపతిరాజు శ్రీనివాసవర్మ**

కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తరపున భారీ మెజార్టీతో విజయం సాధించిన శ్రీనివాస వర్మకు కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించింది. శ్రీనివాసవర్మ 1967 ఆగస్టు 4న భీమవరంలో జన్మించారు. తండ్రి ప్రభుత్వ ఉద్యోగి. మాస్టర్ లైబ్రెరియన్ కోర్సు చదివిన వర్మ లైబ్రేరియన్‌గా ఉద్యోగం చేశారు. ఆ తర్వాత భాజపాలో చేరిన శ్రీనివాసవర్మ రెండు దశాబ్దాల పైగా పార్టీలోనే కొనసాగుతున్నారు. సంఘ్ పరివార్‌తో సత్సంబంధాలు కలిగిన శ్రీనివాసవర్మ, ఏబీవీపీలో చురుగ్గా పనిచేసి పార్టీలో గుర్తింపు పొందారు. 1992 నుంచి 95 మధ్యలో జిల్లా యువమోర్చా అధ్యక్షుడిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భాజపా జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. 2014లో భీమవరం పురపాలక వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గానూ సేవలందించారు. తాజాగా కూటమి తరపున నర్సాపురం అభ్యర్థిగా పోటీచేసిన భూపతిరాజు శ్రీనివాసవర్మ..వైకాపా అభ్యర్థి ఉమాబాలపై భారీ మెజార్టీతో గెలుపొందారు.

## జగన్ చెంతకు విజయమ్మ
- లండన్ నుంచి నేరుగా జగన్ ఇంటికి
- షర్మిలతో కలసి హైదరాబాద్‌కు
- జూన్ 1న లండన్ నుంచి హైదరాబాద్‌కు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎంతైనా కన్న కొడుకు. ఎన్ని మనస్పర్థలు ఉన్నా కొడుకు కాకుండా పోతాడా? ఆయనకు ఆమె తల్లి కాకుండా పోతుందా? కూతురుని గెలిపించమని, కొడుకు గురించి ఒక్క ముక్క కూడా చెప్పని తల్లి విజయలక్ష్మి.. చివరాఖరకు కొడుకు జగన్ ఇంటికే చేరారు.

ఎన్నికల ముందు లండన్ వెళ్లిన విజయమ్మ, అక్కడ షర్మిల కొడుకు రాజారెడ్డి దగ్గర ఉన్నారు. ఎన్నికల తర్వాత షర్మిల కూడా లండన్ వెళ్లారు. జూన్ 1న షర్మిలతో కలసి హైదరాబాద్ వచ్చిన విజయమ్మ, కొడుకు జగన్ ఇంటికి చేరినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో తన కూతురు షర్మిలను గెలిపించాలని వీడియో ద్వారా కోరిన విజయమ్మ.. పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్న కొడుకు జగన్‌ను గెలిపించమని మాత్రం కోరకపోవడం అప్పట్లో చర్చనీయాంశమయింది.

అయితే జగన్‌పై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు, వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. ఆ క్రమంలో జోక్యం చేసుకున్న విజయమ్మ.. కొడుకుపై తోటికోడలు సౌభాగ్యమ్మను



పోటీకి దింపవద్దని షర్మిలకు నచ్చచెప్పి, ఆమెను బరి నుంచి తప్పించడంలో మాత్రం, విజయమ్మ సక్సెస్ అయ్యారని వైసీపీ వర్గాల్లో అప్పట్లో చర్చ జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఓడిపోయిన జగన్ వద్దకు వెళ్లిన విజయమ్మ, ఆయనను ఓదార్చినట్లు చెబుతున్నారు. ఎంతైనా పేగుబంధం కదా మరి?

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 10, జూన్ 2024



## విలన్‌గా విద్యుత్ జమ్వాల్

శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న మ్యాసీవ్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగు, తమిళ్‌లో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈ మూవీలో ట్యాలెంటెడ్ యాక్టర్ విద్యుత్ జమ్వాల్ పవర్ ఫుల్ విలన్ రోల్ పోషిస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఎనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్ లో విద్యుత్ జమ్వాల్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో విద్యుత్ జమ్వాల్ గన్ షూట్ చేస్తూ కనిపించడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది.

దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్, యూనిక్ సెట్టింగ్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రం హై యాక్షన్-ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ ని అందిస్తుంది. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్, మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్, స్టైలిష్ అవతార్ లో కనిపిస్తారు. ట్యాలెంటెడ్ కన్నడ యాక్ట్రెస్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు.

శ్రీ లక్ష్మీ మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ రాక్‌స్టార్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్షన్ వహిస్తున్నారు. ఈ చిత్రానికి మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ యాక్షన్ కొరియోగ్రాఫ్.



## ట్రైలర్ అంటే.. పెద్ద ఛాలెంజే..

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ వరల్డ్ మూవీ కల్కి 2898 ఏడీ జూన్ 27న రిలీజ్ కి సిద్ధం అవుతోంది. భారీ బడ్జెట్ తో వైజయంతీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ చిత్రంగా కల్కి 2898ఏడీ థియేటర్స్ లోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. సినిమా నుంచి బుజ్జి అండ్ భైరవ యానిమేషన్ సిరీస్ ని రిలీజ్ చేశారు. దీనికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే బుజ్జి పేరుతో అడ్వాన్స్ మోడల్ కారుని కల్కి మూవీ కోసం డిజైన్ చేశారు. ఈ కారుని ప్రస్తుతం ప్రమోషన్స్ లో ఉపయోగిస్తున్నారు. ఇదిలా ఉంటే జూన్ 10న కల్కి మూవీ ట్రైలర్ రిలీజ్ చేస్తామని చిత్ర యూనిట్ ప్రకటించింది. సినిమాపై హైప్ క్రియేట్ అయ్యి మొదటి రోజు పబ్లిక్ థియేటర్స్ కి వచ్చేలా చేయడంలో ట్రైలర్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పాలి. సినిమా కంటెంట్ కనెక్ట్ అయ్యేలా ట్రైలర్ ను సాలిడ్ గా రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కల్కి ట్రైలర్ ని జూన్ 10న రిలీజ్ చేయడం కరెక్టేనా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. దీనికి కారణం దేశ వ్యాప్తంగా ప్రస్తుతం పొలిటికల్ బజ్ నడుస్తోంది. పబ్లిక్ అంతా కూడా ఆ పొలిటికల్ మూడ్ లోనే ఉన్నారు. మరో వైపు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ వ్యక్తి రామోజీరావు చనిపోయారు. అతని కోసం ఏపీలో రెండు రోజులు సంతాప దినాలు ప్రకటించారు. అలాగే కేంద్రంలో ప్రధానిగా ప్రమాణస్వీకారం, క్యాబినెట్ ప్రకటనపైన మీడియా ఫోకస్ ఉంది. ఏపీలో కూడా చంద్రబాబు ప్రమాణస్వీకారం జూన్ 12న ఉంది. మరో వైపు ఏపీలో టీడీపీ తమ కార్యకర్తలపై దాడులకి తెగబడుతుందని వైసీపీ ఆందోళనలు చేస్తోంది. సోషల్ మీడియా మొత్తం ఏపీ రాజకీయాలపైనే చర్చ నడుస్తోంది. పవన్ కళ్యాణ్ ఇంపాక్ట్ ఇలానే నెల రోజులు కొనసాగిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అతని ప్రమాణస్వీకారం, అలాగే డిప్యూటీ సీఎం అంటున్నారు.. అది ఇవ్వకపోయినా రచ్చే.. ఇక పవన్ తీసుకునే మొదటి నిర్ణయాలు కూడా కీలకం కానున్నాయి. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల ఫోకస్ పాలిటిక్స్ పైనే ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో కల్కి 2898 ఏడీ ట్రైలర్ రిలీజ్ చేస్తే ఏ స్థాయిలో పబ్లిక్ అటెన్షన్ ని గ్రాబ్ చేస్తుందనేది చెప్పలేని విషయం. కల్కి లాంటి పాన్ వరల్డ్ చిత్రానికి ఈ ట్రైలర్ బజ్ చాలా ముఖ్యం.


## "హనీమూన్ ఎక్స్ ప్రెస్" టీజర్

చైతన్య రావ్, హెబ్బా పటేల్ జంటగా నటిస్తున్న సినిమా "హనీమూన్ ఎక్స్ ప్రెస్". ఈ చిత్రాన్ని న్యూ రీల్ ఇండియా బ్యానర్ పై కేకేఆర్, బాలరాజ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ప్రయోగాత్మకంగా ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ కామెడీగా దర్శకుడు బాల రాజశేఖరుని రూపొందించారు. హనీమూన్ ఎక్స్ ప్రెస్ సినిమా ఈ నెల జూన్ 21న వరల్డ్ వైడ్ థియేటర్లలో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో చిత్ర టీజర్‌ను అమల అక్కినేని విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ, "నా మనసులో అన్నపూర్ణ స్టూడియోస్ కు ప్రత్యేక స్థానం ఉంది. చాలాకాలం నుంచి అమెరికా లో ఉన్న నన్ను, అమల గారు, నాగార్జున గారు ఇండియాకు తీసుకొచ్చారు. అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా కు డీన్ గా బాధ్యతలు అప్పగించారు. వాళ్ల ప్రోత్సాహంతో దర్శకుడిగా నా ఫస్ట్ తెలుగు మూవీ హనీమూన్ ఎక్స్ ప్రెస్ ప్రారంభించాను. ఇందులో అన్నపూర్ణ కాలేజ్ ఫాకల్టీ, స్టూడెంట్స్ ఇతర స్టాఫ్ అన్ని డిపార్ట్‌మెంట్లలో కీలకమైన పాత్రలు వహించారు. నా మెంటార్‌గా భావించే నాగార్జున గారు మా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చెయ్యడం విశేషం. అలాగే, అమల గారు టీజర్ రిలీజ్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. అక్కినేని కుటుంబం నుంచి లభిస్తున్న ఈ సపోర్ట్ కు హనీమూన్ ఎక్స్ ప్రెస్ మూవీ టీమ్ తరుపున నా కృతజ్ఞతలు. మా మూవీ నుంచి టీ సిరీస్ మ్యూజిక్ ద్వారా రిలీజ్ చేసిన నాలుగు సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. కల్యాణి మాలిక్ వీటిని కంపోజ్ చేశారు. స్ఫూర్తి జితేందర్ టైటిల్ సాంగ్‌కు మ్యూజిక్ చేశారు. మంచి రొమాంటిక్ కామెడీ మూవీగా హనీమూన్ ఎక్స్ ప్రెస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు జూన్ 21న థియేటర్స్‌లో రిలీజ్ అవుతుంది అన్నారు.



## ఆకాశానికే జాబిలి అందం.. భూగోళానికే నా చెలి అందం లిరికల్ సాంగ్

తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె.విజయ్‌భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం బ్యూటిఫుల్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. విజయ్‌భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపైకె.విజయ్‌భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజయ్‌భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష అనే అచ్చతెలుగమ్మాయి ఈ చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. ఇటీవల ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. తాజాగా ఈ చిత్రం నుంచి ఆకాశానికే జాబిలి అందం.. భూగోళానికే నా చెలి అందం అంటూ కొనసాగే ఓ ప్రేమగీతాన్ని ఈ చిత్రం నుంచి తొలి లిరికల్ సాంగ్‌గా విడుదల చేశారు. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ పాటకు అలరాజు సాహిత్యం అందించారు. ఆర్.ఆర్. ధ్రువన్ ఈ ప్రేమగీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రేమకథలో సరికొత్తగా వుండే విధంగా ఉషా పరిణయం తెరకెక్కుతోంది. ఈ చిత్రం ప్రేమకు నేనిచ్చే డెఫినేషన్. ఇదొక మంచి లవ్‌స్టోరి, సినిమా లవర్స్‌కు విందుభోజనం లా వుంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో వున్నాయి. ఈ సినిమా సంగీతంలో ధ్రువన్ విశ్వరూపం చూస్తారు అన్నారు.



## సిల్వర్‌స్క్రీన్ సినిమాస్

# ఎల్‌ఎల్‌పి ప్రొడక్షన్ నెం.1

యువ కథానాయకుడు అవినాష్ తిరువీధుల, సిమ్రాన్ చౌదరి జంటగా సిల్వర్‌స్క్రీన్ సినిమాస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా స్క్రిప్ట్ సూపర్‌విజన్-డైలాగ్స్‌తో కార్తి దర్శకత్వంలో శాంతనూపతి, ఆలపాటిరాజా, అవినాష్‌బుయాని, అంకిత్‌రెడ్డిలు నిర్మిస్తున్న 'ప్రొడక్షన్‌నెం. 1' చిత్రం హైదరాబాద్‌లోని సారధి స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం అయింది. హీరో, హీరోయిన్‌లపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ దర్శకుడు బాబీ ఫస్ట్‌షాట్‌కు దర్శకత్వం వహించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి క్లాప్ కొట్టారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నిర్మాతల్లో ఒకరైన శాంతనూపతి మాట్లాడుతూ... మంచి సినిమా తీయాలనే కోరికతో అమెరికా నుంచి వచ్చాము. దాదాపు 4 సంవత్సరాలకుపైగా ప్రయత్నం చేస్తున్నాం. మధ్యలో కరోనా వల్ల చాలా టైం వేస్ట్ అయ్యింది. దాదాపు 30 కథలు దాకా విన్నాము. మా రైటర్ విశ్వజిత్ చెప్పిన ఈ లైన్ బాగా నచ్చింది. దీనికి తోడు సాయిమాధవ్ బుర్రాగారు మా సినిమాకు డైలాగ్స్ రాయడం మరింత ప్లస్ అవుతుంది. మంచి హిట్ సినిమాకు కావాల్సినవి అన్నీ ఇందులో ఉన్నాయి. మంచి టెక్నీషియన్స్ కుదిరారు అన్నారు. దర్శకుడు కార్తి మాట్లాడుతూ... ఇది నాకు తొలి సినిమానే అయినా మంచి కథ, ఆర్టిస్ట్‌లు, టెక్నీషియన్‌లు దొరకడం వల్ల చాలా నమ్మకంగా ఉన్నాను. ఫస్ట్ సినిమాకే టాప్ టెక్నీషియన్స్ సెట్ అవడం నా లక్‌గా భావిస్తున్నా. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఇది ట్రీట్‌లాంటిది. 10వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుంది. మొత్తం 3 షెడ్యూల్స్ ఉంటాయి. నన్ను నమ్మి ఇంతమంచి అవకాశం ఇచ్చిన నిర్మాతలకు థ్యాంక్స్ అన్నారు. హీరో అవినాష్ మాట్లాడుతూ... సినిమాలంటే నాకు చాలా పిచ్చి. నేను చదువుకు కేటాయించిన సమయం కన్నా.. సినిమాల్లో గడిపిన సమయమే ఎక్కువ. నిర్మాతలు నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్స్. మంచి కథ సెట్ అవడం, దానికి టాప్ టెక్నీషియన్‌లు పని చేస్తుండడం మా యూనిట్ అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా హిట్ ఫిల్మ్ ఇస్తాం అన్నారు.



## ముత్యాలతో బేబమ్మా?

తెలుగులో ఫస్ట్ మూవీ ఉప్పెనతో బేబమ్మగా అందరి మనసుల్లో నిలిచిపోయింది కృతి శెట్టి. హీరోయిన్ గా తొలి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. అలా డెబ్యూ మూవీతో హిట్ కొట్టడం చాలా తక్కువమందికి జరుగుతుంటుంది. అంతే కాదు.. తన ఫస్ట్ సినిమా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అయితే ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని శ్యామ్ సింగరాయ్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా కనిపించి మరో విజయాన్ని అందుకుంది కృతి. యంగ్ హీరో అక్కినేని నాగచైతన్యతో కలిసి బంగార్రాజు సినిమాలో యాక్ట్ చేసి హ్యాట్రిక్ సాధించింది. ఆ మూవీలో తన క్యూట్ లుక్స్ తో అందరినీ మెప్పించింది. ఆ తర్వాత బ్యూటీ నటించిన సినిమాలు ప్రేక్షకులను పెద్ద ఆకట్టుకోలేకపోయాయి. దీంతో వరుసగా ఫ్లాపులతో సతమతవుతున్న ఈ బ్యూటీ.. కోలీవుడ్ లో అవకాశాలు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు రీసెంట్ గా తెలుగులో మనమే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జూన్ 7వ తేదీన విడుదలైన ఈ సినిమాలో సుభద్రగా బ్యూటిఫుల్ గా కనిపించి ఆకట్టుకుంది. ఈ మూవీతో పాటు మరికొన్ని చిత్రాల్లో కృతి నటిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఆ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే సినిమాలు చేస్తూనే.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది కృతి. ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్ పోస్ట్ చేస్తూ ఓ రేంజ్ లో ఫాలోవర్లను పెంచుకుంటోంది అమ్మడు. తన ఫ్రెష్ అండ్ పెప్పర్ లుక్స్ షేర్ చేస్తూ కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది కృతి శెట్టి. సన్నని నడుముతో మాయ చేస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్‌లో సందడి చేస్తుంటోంది. అందాల అరాచకమంటే ఏంటో చూపిస్తుంటోంది. స్కిన్ షోతో అలరిస్తుంటోంది. గ్లామర్ షో అంటే ఇలా ఉండాలంటూ రుచి చూపిస్తుంటోంది. తన ఫోజులతో నెట్టింట సెగలు పుట్టిస్తుంటోంది. ఎప్పటికప్పుడు తన పిక్స్ తో నెట్టింట ట్రెండింగ్ అవుతూనే ఉంటోంది. తాజాగా దివి నుంచి భువికి వచ్చిన ఏంజెల్ లా కనిపించి క్లీన్ బౌల్డ్ చేసింది. వైట్ కలర్ డ్రెస్ పై ముత్యాలతో అదరగొట్టేసింది. సింపుల్ హెయిర్ స్టైల్ తో వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. ప్రస్తుతం ఆమె పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. బేబమ్మ దేవకన్యలా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. అందానికి ఇమేజ్ అంటూ రచ్చరచ్చ చేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తూ కామెంట్ల బాక్స్ నింపేస్తున్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144